క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వర్ని(చందూర్): మండలంలోని ఘనపూర్‌లో సీసీ రోడ్డు పనులను సోమవారం జెడ్పీటీసీ అంబర్ సింగ్ ప్రారంభించారు. మండల ఉపాధ్యక్షులు దళ గౌడ్, ఘన్పూర్ స ర్పంచ్ గంగారం, చందూరు మండల కాంగ్రెస్ అధ్య క్షుడు పోతరాజు శ్రీనివాస్, నాయకులు గాండ్ల సాయిలు, నిరాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీమా కోసం దరఖాస్తుల స్వీకరణ



బాల్కొండ: కొత్తగా పట్టదారు పాస్‌పుస్తకం పొందిన రైతులు బీమాకు దరఖాస్తు చేసుకో వాలని మండల వ్యవసాయ అధికారి మహేం దర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలం లోని వన్నెల్(బి) గ్రామంలో రైతులకు అవ గాహన కల్పించారు. 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సున్న వారు అర్హులన్నారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ కిషన్, రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు బీమా కార్డుల పంపిణీ



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రా మంలో పారిశుద్ధ్య కార్మికులకు బీమా కార్డు లతో పాటు రెయిన్‌కోట్లను సోమవారం సర్పం చ్ ఏనుగు గంగారెడ్డి అందజేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సాక్షి, నెట్‌వర్క్: వీఆర్‌ఏలను వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడు దల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా వ్యాప్తంగా పలువురు వీఆర్‌ఏలు సీఎం కేసీఆ ర్‌తో పాటు ఎమ్మెల్సీ కవిత, స్థానిక ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

చెక్కుల పంపిణీ



రుద్రూర్: కోటగిరి మండలంలో పలువురి లబ్ధి దారులకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం షాదీ ముబారక్ చెక్కులను అంద జేశారు. అనంతరం దివ్యాంగులకు పెన్షన్ పెం చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వ హించారు. కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, రైతు సమితి అధ్యక్షుడు కిశోర్ బాబు, విండో చైర్మన్ కూచి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



బోధన్‌రూరల్: బోధన్‌లో సోమవారం మండల సమాఖ్య-1 సమావేశం అధ్యక్షురాలు పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో వినోద్‌తో కలిసి ఆమె గ్రామ సమాఖ్యల పనితీరు, రికార్డుల నిర్వహణను పరిశీలించా రు. అనంతరం గ్రామ సమాఖ్య సభ్యులకు రు ణాలు, చిన్న పరిశ్రమాల ఏర్పాటుపై అవగహ న కల్పించారు. తర్వాత రూ. 6.50 లక్షల విలు వ చేసే పీఎంఎఫ్ఎంఈ చెక్కు ను యూబీఐ మే నేజర్ వెంకట శేఖర్ అందచేశారు.

మణిపూర్‌లో అల్లర్లను నిరోధించాలి



ఆర్మూర్‌టౌన్: మణిపూర్ రాష్ట్రంలో జరుగు తున్న అల్లర్లను నిరోధించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, దాసు తదితరులు సోమవారం తహసీల్దార్ వేణుగోపాల్ గౌడ్‌కు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో నాయకులు సూర్య శివా రీజ, కుతాడి ఎల్లయ్య, భూమన్న, కిషన్, కుల్దీ ప్‌శర్మ, జాదవ్ రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సంఘం నిధులు మంజూరు

నందిపేట్ (ఆర్మూర్) : మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయి. నిధుల మంజూరు పత్రాన్ని సోమవారం జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు గ్రామ సర్పం చులకు అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, నూత్ పల్లి సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ భరత్, బీఆర్‌ఎస్ నాయకులు ఎర్ర ముత్యం, మజర్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల లొల్లి..

- డబ్బులు ఇచ్చిన వారికే ప్రాధాన్యత అంటూ ఆరోపణ
- అర్హులకు అన్యాయం చేశారంటూ దరఖాస్తుదారుల ఆందోళన



బాల్కొండలో అధికారులను నిలదీస్తున్న దరఖాస్తుదారులు

బాల్కొండ: మండల కేంద్రమైన బాల్కొండలో ని ర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హుల ఎంపిక కో సం సోమవారం గ్రామసభ నిర్వహించి లక్కీ డ్రా ను తీశారు. అయితే అర్హులకు కాకుండా అనర్హులకు ఇళ్లు కేటాయించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారం టూ దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశా రు. 102 ఇళ్ల కోసం 461 మంది దరఖాస్తు చేసుకు న్నారు. పోటీ తీవ్రంగా ఉండటంతో అధికారులు ల క్కీ డ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేశారు. కడు పేద వారికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ ఒత్తిళ్లతోనే లబ్ధిదారుల ఎంపిక చేపట్టారని అధికారులను నిలదీశారు. ఏ ప్రాతిపదికన డ్రా నిర్వహించారంటూ ప్రశ్నించారు. స్థానిక నాయకులు, అధికారులు డబ్బులు తీసుకుని లబ్ధిదారుల ఎంపిక చేశారని ఆరోపించారు. లక్కీ డ్రాలో ఇళ్లు దక్కని పేదలు కన్నీరు పెట్టుకున్నారు.

రాజకీయ సిఫార్సులకు ప్రాధాన్యత

కమ్మర్‌పల్లి: మండల కేంద్రమైన కమ్మర్‌పల్లిలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు న్యాయం జరగలేదని పలువురు దరఖా స్తుదారులు అధికారులపై గరం గరం అయ్యారు. సోమవారం రైతు వేదిక భవనంలో సర్పంచ్ గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఇళ్ల కోసం 533 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. 144 ఇళ్లు మంజూరు కాగా ఇందులో 64 ఇళ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అయితే అనర్హులకు ఇళ్లు కేటాయించారంటూ పలువురు సభలో గందరగో ళం సృష్టించారు. 30 ఏళ్లుగా స్థానికంగా ఉంటున్నా ఇళ్లు కేటాయించకుండా రాజకీయ నాయకులు చెప్పిన వారికి అవకాశం కల్పిస్తున్నారని ఆరోపిం చారు. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి అనర్హులను జాబితా నుంచి తొలగిస్తామని తహసీల్దార్ ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ గౌతమి, ఎంపీటీసీ సుధాకర్, కోఆప్షన్ మెంబర్ అజ్మత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు చెప్పొచ్చు



లక్కీ డ్రా తీస్తున్న ఎంపీపీ లావణ్య

బాల్కొండ: లక్కీ డ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించే విషయంలో అభ్యంతరాలు ఉంటే చెప్పొచ్చని ఎంపీపీ యమగంటి లావణ్య అన్నారు. సోమవారం బాల్కొండలోని ఓ పం క్షన్ హాలులో లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభ నిర్వహించి అనంతరం లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులకు కేటాయించారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను తహసీల్దార్ కార్యాల యంలో అందుబాటులో ఉంచుతామని వెల్లడిం చారు. 27న తుది జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు. 461 దరఖాస్తుదారుల్లో 67 మం ది స్థానికులను, 35 మంది ఇతర ప్రాంతాల వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జెడ్పీటీసీ లావణ్య, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, సర్పంచ్ బూస సునీత, తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోసం చేశారు



గుడిసెలో నివసిస్తున్నాం. ఇం టి కోసం దరఖాస్తు చేస్తే లక్కీ డ్రా పేరిట మోసం చేసి మం జూరు చేయలేదు. డబ్బులు ఇచ్చినోళ్లకే కేటాయిస్తున్నారు.

– సంకు లక్ష్మి, బాల్కొండ

పేదోళ్లను గుర్తించలేదు



పేదవారిని గుర్తించడం లేదు. నాయకులకు నచ్చిన వారికే ఇల్లు కేటాయిస్తున్నారు. ఇవ్వ డానికి మా దగ్గర డబ్బులు లేవు. రూ. 1.50 లక్షలు తీసు కొని ఎంపిక చేస్తున్నారు.

–భాగ్యలక్ష్మి, బాల్కొండ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కార్మికులకు రెయిన్‌కోట్లను అందిస్తున్న వినీత

ఆర్మూర్‌టౌన్: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాల యంలో సోమవారం పారిశుద్ధ్య కార్మికులు వర్షంలో ఇబ్బందులు పడకుండా రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు చెత్తను బయట వేయకుండా చెత్త సేకరణకు వచ్చే ట్రాక్టర్‌లోనే వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ ప్రసాద్‌చౌహాన్, సానిటరీ ఎస్సై మహేష్‌కు మార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పూర్ణమౌళి తదిత రులు పాల్గొన్నారు.

పోడు భూముల సమస్య పరిష్కరించాలి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఏవో ముంతాజొద్దీన్

బోధన్‌టౌన్: పోడు భూముల సమస్య పరిష్కరిం చాలని బోధన్ ఆర్డీవో కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు వినతిపత్రం అందజేశారు. 13 ఫిర్యా దులు అందగా వీటిలో 10 పోడు భూములు, మరో మూడు ఇతర సమస్యలకు సంబంధించినవని ఆర్డీవో కార్యాలయ ఏవో ముంతాజొద్దీన్ తెలిపారు. వర్షాలకు ఇళ్లు కూలిపోవడంతో ఆర్థిక సహాయం అందించాలని పట్టణంలోని శర్భతీ కెనాల్ కాలనీలో నివాసం ఉంటున్న సయ్యద్ బషీరొద్దీన్, అమీరొద్దీన్ కోరారు. అదేవిధంగా వర్ని మండలం శంకోర గ్రామానికి చెందిన మెగావత్ భారతి తనకు 3.10 గుంటల భూమి ఉంటే పట్టాదారు పాస్‌పుస్తకంలో కేవలం 28 గుంటలు మాత్రమే అందులో నమోదు చేసి అన్యాయం చేశారన్నారు. సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలనే తదితర డిమాండ్లతో పం చాయతీ కార్మికులు జిల్లా వ్యాప్తంగా సోమవారం నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. వివిధ పార్టీలు, సంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు. కార్మికులకు రూ. 10 లక్షల బీమా, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రుద్రూర్ మండలం సులేమన్ నగర్‌లో కూలీలతో చేయి స్తున్న పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్మికులు అడ్డుకున్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



వెంకటాపూర్‌లో నిర్వహించిన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

సాక్షి, నెట్‌వర్క్: రాష్ట్ర మంత్రి కేటీఆర్ జన్మ దిన వేడుకలను సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు జిల్లా వ్యాప్తంగా పలు మండ లాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. మాక్లూర్ మండలం మండలం లోని వెంకటాపూర్‌లో నిర్వహించిన కార్య క్రమంలో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి



రెంజల్: మండలంలోని రెంజల్, దూపల్లి, ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామాల పరిధిలోని లిం కు రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక గాంధీ విగ్రహం వద్ద రైతులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సోమవారం ఎడపల్లి మం డలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతులు దీక్షలో కూర్చున్నారు. రోడ్డు పనుల కోసం రైతులు చేపట్టిన దీక్షలు 27వ రోజుకు చేరు కున్నాయి. కార్యక్రమంలో రైతులు రాజేశ్వర్‌గౌడ్, జగదీశ్‌రెడ్డి, హన్మంతు, లింగం, డాక్టర్ రాజరెడ్డి, అంజయ్యలతో పాటు రెంజల్ గ్రామ రైతులు కటి కెల శ్రీనివాస్, దేశ్‌పేట్ పోశెట్టి, లోలపు ఒడ్డెన్న, బుజ్జి, అన్నం పోశెట్టి పాల్గొన్నారు.

పాఠశాల పనులకు నిధులు



డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండలం నూత్‌ప ల్లి బీసీ గురుకుల పాఠశాలలో డ్రైనేజీ, ఇతర మర మ్మతుల కోసం జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు రూ.3లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు నూత్‌పల్లి గ్రామ సర్పంచ్ కూనింటి రవి కుమార్‌కు సోమవారం ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. వీలై నంత త్వరగా పనులు చేపట్టి పూర్తి చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ సూచించారు. కార్యక్రమంలో ఎంపీ టీసీ గంగామణి, హన్మంత్ రెడ్డి, రమేశ్ రెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి..

బోధన్‌టౌన్: బోధన్ పట్టణ అభివృద్ధికి సీఎం కేసీ ఆర్ రూ. 25 కోట్లు మంజూరు చేయడం అభినం దనీయం అని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు రవీం దర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మె ల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గం గారాం, కౌన్సిలర్లు ధూప్‌సింగ్, అబ్దుల్లా, జావిద్, ఆమేర్, కో ఆప్షన్ మెంబర్ రుద్ర సత్యనారాయణ, నాయకులు గంగాధర్‌గౌడ్, నక్కలింగారెడ్డి, తోకల గంగారెడ్డి, అద్దంకి లింగన్న, ఉషాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆర్మూర్ డిపో మేనేజర్‌గా శ్రీనివాస్



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా టి. శ్రీని వాస్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ పని చేస్తున్న మేనేజర్ కవిత హైదరాబా ద్‌కు బదిలీపై వెళ్లారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

రుద్రూర్: రుద్రూర్ సీఐగా జయేష్‌రెడ్డి సోమవారం బాధ్య తలు స్వీకరించారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



రుద్రూర్: కోటగిరి మండలం టాక్లీ, హెగ్డోలి, సోంపూర్, సాలూరా మండలం హున్సా గ్రామ శివారులో సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు కృష్ణ చైతన్య, సాయి చరణ్, దినేష్ సోయా పంటను పరిశీలించారు. వర్షాల వల్ల సోయా నీట మునగడంతో పొగాకు లద్దె పురుగు ఆశించినట్టు గుర్తిం చినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.

మహిళా సంఘ భవనానికి భూమి పూజ

మాక్లూర్: మండలంలోని గంగరమంద గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణంకు సర్పంచ్ అనుగు గంగాధర్ భూమి పూజ చేశారు.

నిధుల మంజూరు

మాక్లూర్: మండలంలోని మెట్టు, అమ్రాద్ తండాలకు మం జూరైన 15వ ఆర్థిక సంఘం నిధుల ఉత్తర్వులను జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు సర్పంచ్‌లకు అందజే శారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రమ ణరావు, సంపత్‌రావు, అంజయ్య, మనోహర్‌రావు, మాణికే శ్వర్‌రావు, నీలంరెడ్డి, జీవన్‌రావులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ప్రణాళిక అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మోటివేటర్



ఎడపల్లిలో జ్ఞాపికను అందజేస్తున్న సర్పంచ్

కమ్మర్‌పల్లి: జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగా లంటే ప్రతి అడుగును ప్రణాళికబద్ధంగా వేయాలని ఇంపాక్ట్ మోటివేటర్ బాంధవ్య అన్నారు. మండ లంలోని హాసకొత్తూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థులకు టైం మేనేజ్‌మెంట్, జీవిత లక్ష్య నిర్ధారణ అనే అంశాలపై అ వగాహన కల్పించారు. హెచ్‌ఎం కృష్ణకుమార్ పాల్గొన్నారు.

ఎడపల్లి: నిరుపేద విద్యార్థులు చదువులో రాణిం చేందుకు సహకారం అందజేస్తానని జిల్లా సర్పంచు ల ఫోరం అధ్యక్షుడు, నవీపేట సర్పంచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఎడపల్లి బాలికల గురు కుల పాఠశాలలో పది, ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాం కులు సాధించిన బాలికలను పతకాలతో పాటు జ్ఞా పికలతో సన్మానించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ తాను చిన్నతనంలో చదువు కోసం ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. జెడ్పీ ఉపా ధ్యక్షురాలు రజిత యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం బాలిక విద్యను ప్రోత్సహిస్తోందన్నారు. ఎంపీపీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి, సర్పం చులు ఆకుల మాధవి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రవి నాయక్, ఎంపీటీసీలు బుద్ధుల పద్మ, మనీషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం చదవాలి



విద్యార్థులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఆర్మూర్‌టౌన్: ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని క్షత్రీయ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు, ఆర్టీసీ ముఖ్య కార్యని ర్వహణాధికారి డాక్టర్ విశ్వనాథ్ రవీందర్ అన్నారు. ఆర్మూర్‌లో సోమవారం క్షత్రియ సమాజ్ అధ్య క్షుడు మదన్ మోహన్ అధ్యక్షతనలో పది, ఇంటర్, ఐఐటీ, ఎంబీబీఎస్‌లో ఉత్తమ మార్కులు సాధిం చిన క్షత్రీయ కులానికి చెందిన విద్యారులను సన్మా నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృషి, పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఉన్నత స్థానాలను ఎద గవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్ పర్సన్ పండిత్ వినీత, ప్రాంతీయ సమాజ్ సభ్యులు విశ్వనాథ్ బాలకిషన్, అల్జాపూర్ శ్రీనివాస్, పూజారి రాజేశ్వర్, విష్ణు, దినేష్ వైద్య, ఖాందేష్ శ్రీనివాస్, కార్యదర్శి పండిత్ ప్రేమ్, అల్జాపూర్ లక్ష్మీ నారాయ ణ్,, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాందేష్, సంగీతా ఖాం దేష్, బాదాం రాజ్ కుమార్, బారాడ్ రమేష్, జనార్దన్ రాజు, అల్జాపూర్ రేవతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పోలీసు అధి కారులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్స్ ఆడవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా బ్యాంకుల్లో సొమ్మును దోచుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకుండా చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై లక్ష్మణ్, హెచ్‌ఎం సీతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్, కమిటీ సభ్యులు పీసీ గంగారెడ్డి, గంగాకిషన్, న క్కల లక్ష్మన్, మల్లయ్య, చిన్నారెడ్డి, అయ్యప్ప శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

29న బోధన్‌లో ఆధ్యాత్మిక కార్యక్రమం



బోధన్: అధిక శ్రావణ మాసం నేపథ్యంలో వీర శైవ లింగాయత్, జంగమ సమాజ ఆధ్వర్యంలో 29న బోధన్‌లో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిం చనున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం బోధన్‌లో సమాజ జిల్లా ప్రతినిధులు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి కాశీ పీఠ జగద్గు రువు చంద్రశేఖర్ శివాచార్య మహాస్వామి, మహా రాష్ట్ర ప్రాంత బార్సీ మఠాధిపతి మణికంఠ శివా చార్య మహరాజ్ హాజరవుతారని వారు తెలిపారు. కార్యక్రమంలో సమాజ్ జిల్లా ప్రతినిధులు వీఆర్ దేశాయ్, శివకుమార్ అప్ప, శ్యామ్ రావు, బాబ యప్ప, లక్ష్మణ్ పటేల్, నర్సింగ్ అప్ప, యాదవ రావు పటేల్ పాల్గొన్నారు.

నిమిషాంబ దేవీ ఆలయంలో టీటీడీ అధికారి



బాల్కొండ: బాల్కొండలోని నిమిషాంబ దేవీ ఆల యాన్ని సోమవారం టీటీడీ అధికారి రామానాథం సందర్శించారు. ఆలయంలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఎంత ఖర్చు అవుతుందో అం చనాలు తయారు చేసేందుకు వచ్చినట్లు వెల్లడిం చారు. ఆయన వెంట ఆలయ పూజారి కృష్ణరావు జోషి, సభ్యులు పాల్గొన్నారు.

నియామకం..

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం

సాక్షి, నెట్‌వర్క్: వివిధ మండలాలకు అధ్యక్షులను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీన ర్సయ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మా క్లూర్‌కు రామావత్ సురేష్‌నాయక్, ఆర్మూర్‌కు ద్యా గ ఉదయ్, రెంజల్‌కు గోపికృష్ణ, ముప్కాల్‌కు గడ్డం సంతోష్‌రెడ్డి, మెండోరాకు నడ్పి సాయన్న, ఆలూ ర్‌కు గంగాధర్, ఎడపల్లికి ఇంద్రకరణ్, నవీపేటకు ద్యాగ సిరస్, బోధన్‌కు ఆర్.మనోహర్, సాలూర మండల అధ్యక్షుడిగా జి. ప్రవీన్‌ను నియమించారు.

పీఆర్టీయూ మండల కార్యదర్శి నియామకం

పెర్కిట్(ఆర్మూర్): మండల పీఆర్టీయూ ప్రధాన కా ర్యదర్శిగా చేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయుడు సంగెం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్ర మంలో అశోక్‌ను సర్పంచ్ ఇందూర్ సాయన్న, హె చ్‌ఎం మాధవ రెడ్డి సన్మానించారు. ఉపాధ్యాయు లు ప్రసాద్, మధుసూదన్, సురేందర్, అనసూయ, గంగాధర్, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	హిడింబ – 11.00, 4.40, 10.20 హత్య (తెలుగు) – 1.55, 7.35
స్క్రీన్-2 –	బేబి (తెలుగు) – 11.45, 3.15, 6.45, 10.15
స్క్రీన్-3 –	ఓపెన్‌హ్యామర్ (ఇంగ్లీష్) – 10.00, 2.00, 6.00, 10.00
స్క్రీన్-4 –	హర్ చాప్టర్ (తెలుగు) – 1.15, సామజవరగమన – 3.40 ఫొటో స్టూడియో – 6.40 మిషన్ ఇంపాజిబుల్ – 9.30